# భూతదయ

రాజుగారి కొలువులో నిండుసభలో అహింసను గురించిన చర్చ వచ్చింది.

ఇద్దరు ప్రజ్ఞావంతులు చెరోపక్షాన తగులుకునేప్పటికి మిగిలిన వారంతా విరమించి వినోదం చూడసాగారు.

బక్కవాడైనా అహింసకూడదని ఘట్టిగా వాదిస్తున్నాడు ఒకడు ; బలవంతుడే కాని అహింస పరమధర్మమని వాదించి నెగ్గలేకుండా ఉన్నాడు, రెండోవాడు.

సభ బక్కవాడి పక్షం అయిపోతున్నది క్రమంగా.

బలవంతుడి మొహం జేగురించింది, ఆగ్రహం పట్టలేక పోయినాడు. బలహీనుడి మీదికి లంఘించాడు. మెడ రెండు చేతులో పట్టుకొని తోటకూర కాడను ఊపినట్టు ఊపాడు.

బక్కవాడు గుడ్లు తేలవేశాడు. అహింస గెలిచింది.

*ముద్రణ : కవిరాట్టు సంకలనంలో, డిసెంబర్ 1946*
*యువ బుక్ డిపో, మద్రాస్,*